కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -99 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 17-04-2026 శుక్రవారం పేజీలు : 6

# చట్టసభల్లో నారీ గర్జన..

# నవ భారత్‌కు ఇదే పునాది

## : ప్రధాని మోదీ భావోద్వేగ ప్రసంగం

న్యూఢిల్లీ: పార్లమెంటు ప్రత్యేక సమావేశాల వేళ 'నారీ శక్తి వందన్ అధినియం' బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం చారిత్రక ఘట్టాలకు వేదికైంది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు.

కోట్లాది మంది సోదరీమణుల కల సాకారం

"దేశంలో మహిళా రిజర్వేషన్ల గురించి ఎన్నో ఏళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయి, కానీ వివిధ కారణాల వల్ల అవి పూర్తి కాలేదు. బహుశా ఆ పవిత్ర కార్యానికి దేవుడు నన్నే ఎంచుకున్నాడేమో" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ బిల్లు కేవలం చట్టసభల్లో సీట్ల కేటాయింపు మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది సోదరీమణుల ఆకాంక్షలకు, వారి కలలకు దక్కిన గుర్తింపు అని ఆయన నొక్కి చెప్పారు.

వికసిత్ భారత్‌లో మహిళలదే కీలక పాత్ర

భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఈ ప్రయాణంలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని ప్రధాని స్పష్టం చేశారు. "మహిళల అభివృద్ధి నుంచి మహిళల నేతృత్వంలోని అభివృద్ధి దిశగా మనం సాగుతున్నాం. ముద్ర యోజన నుండి స్టార్టప్ ఇండియా వరకు ప్రతి పథకంలోనూ మహిళలు తమ సత్తా చాటుతున్నారు. ఇప్పుడు చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం పెరగడం వల్ల దేశ విధాన నిర్ణయాల్లోనూ వారి ముద్ర కనిపిస్తుంది" అని ప్రధాని అన్నారు.

ప్రజాస్వామ్యానికి కొత్త శోభ

కొత్త పార్లమెంటు భవనంలో చేపట్టిన తొలి చారిత్రక చర్య ఇదే కావడం గమనార్హమని మోదీ పేర్కొన్నారు. "ఈ కొత్త భవనంలో మహిళా శక్తికి పట్టాభిషేకం చేయడం ద్వారా మన ప్రజాస్వామ్యానికి కొత్త శోభ వచ్చింది. ఇది భారత ప్రజాస్వామ్యానికి గర్వకారణమైన సమయం" అని ఆయన అన్నారు. చట్టసభల్లో మహిళల సంఖ్య పెరగడం వల్ల చర్చలు మరింత అర్థవంతంగా, సున్నితత్వంతో సాగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.


2 లో

## తెలంగాణ తల్లిని అవమానిస్తే

# సహించేది లేదు..!!



హైదరాబాద్, (బిఎన్ఎస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై పార్లమెంటు సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని, అమరవీరుల త్యాగాలను కించపరిచేలా ఉన్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకుల తీరుపై నిప్పులు చెరిగారు.

తెలంగాణ ఏర్పాటు పాకిస్థాన్ విభజనతో సమానమా?

తెలంగాణ విభజనను భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం తేజస్వి సూర్య అజ్ఞానానికి నిదర్శనమని మంత్రి పొన్నం విమర్శించారు. "తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగబద్ధంగా, పార్లమెంటులో ఉభయ సభల ఆమోదంతో ఏర్పడింది. దీనిని అవహేళన చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమే. ఆనాడు సుష్మా స్వరాజ్ వంటి బీజేపీ పెద్దలే బిల్లుకు మద్దతు ఇచ్చారు. కానీ నేడు ప్రధాని నుంచి సామాన్య ఎంపీ వరకు అందరూ తెలంగాణపై అక్కసు వెళ్లగక్కుతున్నారు" అని ధ్వజమెత్తారు.

2 లో

## పార్లమెంట్‌లో హై వోల్టేజ్ పాలిటిక్స్

### మమతా పార్టీ తీరుపై రాహుల్ తీవ్ర అభ్యంతరం



2 లో

న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి.

## మహారాష్ట్రలో ఇక కొత్త రూల్

### మరాఠీ రాకపోతే ఏకంగా లైసెన్స్ రద్దు



2 లో

న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): ఆటోరిక్షా, టాక్సీ డ్రైవర్లకు షాకిచ్చేలా మహారాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలంటే ఇకపై మరాఠీ భాష తప్పనిసరి అని రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రకటించారు.

## ఆనంకు 'వైసీపీ' ఘాటు కౌంటర్


2 లో

నెల్లూరు (బిఎన్ఎస్) : నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వేదికగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేసిన విమర్శలను వైసీపీ సీనియర్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆనంపై ఘాటుగా విరుచుకుపడ్డారు.

అభివృద్ధి జగన్ క్రెడిట్ కాదా? – కాకాణి గోవర్ధన్ రెడ్డి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. "జువ్వలదిన్నె హార్బర్ ప్రాజెక్టు వైఎస్ జగన్ హయాంలోనే వేగవంతమై, పూర్తి కావడానికి అవసరమైన నిధులు విడుదలయ్యాయి. ఆనాడు జగన్ గారు చూపిన చొరవ వల్లనే నేడు మత్స్యకారులకు ఈ సదుపాయం లభించింది. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కేవలం రాజకీయ పగతోనే వాస్తవాలను వక్రీకరిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ఎవరు ఎంత ఖర్చు చేశారు? ఎవరి హయాంలో పనులు పూర్తయ్యాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

## పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై

# బీజేపీ 'రామబాణం'

హైదరాబాద్, (బిఎన్ఎస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మరియు ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలను బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తీవ్రంగా తిప్పికొట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కేవలం రాజకీయ ఉనికి కోసమే విషయాన్ని వక్రీకరిస్తున్నారని, తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి రగిల్చి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు.


2 లో

కాంగ్రెస్ చరిత్రే తెలంగాణ ద్రోహం

పొన్నం ప్రభాకర్ విమర్శలకు బదులిస్తూ రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు.

## చట్టసభల్లో మహిళా కోటాపై పార్లమెంటులో వాడివేడి చర్చ



న్యూఢిల్లీ: పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు మరియు నియోజకవర్గాల పునర్విభజనపై జరిగిన చర్చ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అధికార పక్షం ఈ బిల్లును 'మహిళా సాధికారతకు నిదర్శనం' అని కొనియాడగా, ప్రతిపక్షాలు అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను ప్రస్తావిస్తూ నిలదీశాయి.

బిజెపి (తేజస్వి సూర్య): దక్షిణాదికి ఇది గొప్ప వరం

బిజెపి ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడుతూ, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై ప్రతిపక్షాలు అనవసర భయాందోళనలు సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.

2 లో

## పార్లమెంటులో 'ప్రియాంక' గర్జన


2 లో

న్యూఢిల్లీ: పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తనదైన శైలిలో ప్రసంగించి సభను ఆకట్టుకున్నారు. మహిళా సాధికారతపై ప్రభుత్వం చూపిస్తున్న ఆర్భాటం కంటే, క్షేత్రస్థాయిలో వారికి అందే న్యాయం ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు.

అమలుపై సందిగ్ధత ఎందుకు?

బిల్లును ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూనే, దాని అమలులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలపై ప్రియాంక గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బిల్లును ఆమోదించడం సంతోషమే, కానీ దీనిని జనాభా గణన మరియు నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమలు చేస్తామనడం మహిళలను వంచించడమే. మహిళలకు రిజర్వేషన్లు దక్కడానికి ఇంకా ఎన్ని దశాబ్దాలు వేచి చూడాలి? వెంటనే ఈ కోటాను అమలు చేసేలా కేంద్రం చర్యలు తీసుకోవాలి" అని ఆమె డిమాండ్ చేశారు.

## దేశంలో మరో ఉగ్ర కుట్ర భగ్నం


2 లో

న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): దేశంలో దాయాది పాకిస్థాన్ పన్నిన భారీ ఉగ్ర కుట్రను పంజాబ్ పోలీసులు భగ్నం చేశారు. అమృత్‌సర్, మొహాలీ ప్రాంతాల్లో స్టేట్ స్పెషల్ ఆపరేషన్స్ సెల్ నిర్వహించిన మెరుపు దాడుల్లో ఒక అనుమానిత ఉగ్రవాదిని అరెస్ట్ చేశారు.

BNS BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్



# చట్టసభల్లో నారీ గర్జన..
# నవ భారత్‌కు ఇదే పునాది

మొదటి పేజీ తరువాయి



సమిష్టిగా ముందుకు సాగుదాం
ఈ బిల్లుపై చర్చ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు తమ విభేదాలను పక్కన పెట్టి, మహిళా సాధికారత కోసం ఏకమవ్వాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఇది ఏ ఒక్క పార్టీకో చెందిన విజయం కాదని, మొత్తం దేశానికే గర్వకారణమని ఆయన ఉద్ఘాటించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయిన తర్వాత ఈ రిజర్వేషన్లు పకడ్బందీగా అమల్లోకి వస్తాయని, అప్పటివరకు మహిళా శక్తిని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు.

"నారీ శక్తికి లభించిన ఈ గౌరవం.. నవ భారత నిర్మాణంలో ఒక కీలక మైలురాయి. ఇకపై దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో మన తల్లులు, సోదరీమణులు అగ్రభాగాన నిలుస్తారు" అని ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆనంకు 'వైసీపీ' ఘాటు కౌంటర్

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పబ్బం కోసం విమర్శలా? – కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
మంత్రి ఆనం వైఖరిపై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఆనం రామనారాయణ రెడ్డి గారు గతంలో ఎన్నో పార్టీలు మారారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కగానే జగన్ గారిని విమర్శించడం ఆయన స్థాయికి తగదు. జువ్వలదిన్నెలో జగన్ గారు అడుగుపెడితేనే ఆ ప్రాంత ప్రజల్లో నమ్మకం కలిగింది. అభివృద్ధిని అడ్డుకున్నది టీడీపీ నాయకులే తప్ప వైసీపీ కాదు" అని స్పష్టం చేశారు.

మత్స్యకారుల ప్రయోజనాలే మాకు ముఖ్యం – చంద్రశేఖర్ రెడ్డి
వైసీపీ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని మత్స్యకారుల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. "కేవలం జువ్వలదిన్నె మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, హార్బర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది జగన్ గారు. ఆనం రామనారాయణ రెడ్డి ఇప్పుడు చేస్తున్న విమర్శలు మత్స్యకారులను అవమానించడమే. ప్రజల కళ్లముందున్న అభివృద్ధిని అబద్ధాలతో తుడిచిపెట్టలేరు" అని ధ్వజమెత్తారు.

చర్చకు సిద్ధం..
టీడీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో నెల్లూరు జిల్లాకు చేసిన ఒక్క మేలునైనా చూపించగలరా? అని వైసీపీ నేతలు సవాల్ విసిరారు. అభివృద్ధిపై ఏ వేదిక మీదనైనా చర్చకు తాము సిద్ధమని, మంత్రి ఆనం గతాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా నిరాధారమైన ఆరోపణలు మానుకోకపోతే మత్స్యకారులే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# దేశంలో మరో ఉగ్ర కుట్ర భగ్నం
## ఒకరు అరెస్ట్, 4 హ్యాండ్ గ్రనేడ్లు స్వాధీనం

న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): దేశంలో దాయాది పాకిస్థాన్ పన్నిన భారీ ఉగ్ర కుట్రను పంజాబ్ పోలీసులు భగ్నం చేశారు. అమృత్‌సర్, మొహాలీ ప్రాంతాల్లో స్టేట్ స్పెషల్ ఆపరేషన్స్ సెల్ నిర్వహించిన మెరుపు దాడుల్లో ఒక అనుమానిత ఉగ్రవాదిని అరెస్ట్ చేశారు. అయితే, పంజాబ్ సరిహద్దుల గుండా అక్రమంగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అమృత్‌సర్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితుడి నుంచి 4 అత్యాధునిక హ్యాండ్ గ్రనేడ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
కాగా, రద్దీగా ఉండే ప్రాంతాల్లో లేదా ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేసేందుకు వీటిని సిద్ధం చేసినట్లుగా అనుమానిస్తున్నారు. ప్రాథమిక విచారణలో భాగంగా నిందితుడికి పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లుగా తేలింది. పాక్ నుంచి డ్రోన్ల ద్వారా ఈ ఆయుధాలు సరఫరా అయినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. అనుమానిత ఉగ్రవాది అరెస్టు నేపథ్యంలో పంజాబ్ రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. నిందితుడి నెట్‌వర్క్‌లో ఇంకా ఎంతమంది ఉన్నారు.. వారు ఎక్కడెక్కడ దాడులకు ప్లాన్ చేశారు అన్న కోణంలో విచారిస్తున్నారు.

# పోలీసులను ఆశ్రయించిన వల్లభనేని వంశీ..ఆ ఛానెళ్లకు లీగల్ నోటీసులు..?



న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అరెస్ట్ అయిన తర్వాత గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీ చాలా కాలంగా రాజకీయాలకు, మీడియాకు దూరంగా ఉంటున్న వల్లభనేని వంశీ మోహన్ తాజాగా పోలీసు గడప తొక్కారు. తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మచిలీపట్నంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మాజీ మంత్రి, వైసీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నానితో కలిసి అడిషనల్ ఎస్పీని కలిశారు.
ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా కొన్ని యూట్యూబ్ ఛానళ్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తనపై పథకం ప్రకారం అసత్య ప్రచారాలు చేస్తున్నారని వంశీ ఆరోపించారు. ఒక ప్రైవేట్ విందుకు సంబంధించిన విజువల్స్‌ను తన అనుమతి లేకుండా రహస్యంగా రికార్డ్ చేశారని, వాటిని కావాలని ఎడిట్ చేసి, మార్ఫింగ్ చేసిన ఆడియోతో తప్పుదారి పట్టించే థంబ్‌నెయిల్స్ పెట్టి ప్రసారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అది పూర్తిగా సన్నిహితుల మధ్య జరిగిన ప్రైవేట్ వేడుక అని, దానికి రాజకీయాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు.
తనపై కావాలనే అసత్య వార్తలు ప్రసారం చేసిన సదరు యూట్యూబ్ ఛానెళ్లకు ఇప్పటికే తన తరపు న్యాయవాదుల ద్వారా లీగల్ నోటీసులు పంపినట్లు వంశీ వెల్లడించారు. గత ఏడాది జూలైలో జైలు నుంచి విడుదలైన తర్వాత వంశీ రాజకీయాల్లో అంత క్రియాశీలకంగా లేరు. ఆయన రాజకీయాలకు దూరమవుతున్నారని వార్తలు వస్తున్న తరుణంలో, నేడు పేర్ని నానితో కలిసి ఫిర్యాదు చేయడానికి రావడం వైఎస్సార్సీపీలో చర్చనీయాంశంగా మారింది. వంశీ మళ్ళీ పార్టీలో యాక్టివ్ అవుతారనే సంకేతాలను ఈ పరిణామం ఇస్తోంది.

# తెలంగాణ తల్లిని అవమానిస్తే సహించేది లేదు..!!

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర బీజేపీ ఎంపీల వైఖరిపై ధ్వజం
తెలంగాణ గడ్డపై గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు పార్లమెంటులో రాష్ట్రానికి అవమానం జరుగుతుంటే నోరు మెదపకపోవడం దౌర్భాగ్యమని పొన్నం ప్రభాకర్ అన్నారు.

"కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్.. మీరు తెలంగాణ బిడ్డలేనా? మీ తల్లిని అవమానపరుస్తుంటే చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారా? మీకు తెలంగాణ రక్తం ఉంటే వెంటనే స్పందించాలి. లేదంటే కన్నతల్లికి ద్రోహం చేసిన వారిగా చరిత్రలో మిగిలిపోతారు" అని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

స్పీకర్‌కు ఫిర్యాదు.. సభ్యత్వ రద్దుకు డిమాండ్
తేజస్వి సూర్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వెంటనే పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన రాష్ట్రాన్ని అవహేళన చేసినందుకు ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసి, వెంటనే బర్తరఫ్ చేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయంలో తమ నాయకుడు రాహుల్ గాంధీకి కూడా పూర్తి వివరాలతో మెయిల్ పంపినట్లు తెలిపారు.

తెలంగాణలో తిరగనిస్తాం కానీ..
తెలంగాణ ఏర్పాటుపై విషం చిమ్మే నాయకులు రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరగగలుగుతున్నారంటే ఇక్కడ లా అండ్ ఆర్డర్ బాగుండటమే కారణమని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంతో ఆడుకుంటే సహించేది లేదని, భవిష్యత్తులో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, తెలంగాణ వ్యతిరేక శక్తులపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# చట్టసభల్లో మహిళా కోటాపై పార్లమెంటులో వాడివేడి చర్చ

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు ఈ ప్రక్రియ వల్ల అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.

"డీలిమిటేషన్ వల్ల కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాల సీట్లు పెరుగుతాయే తప్ప తగ్గవు. ఉదాహరణకు కేరళలో సీట్లు 20 నుండి 30కి పెరిగే అవకాశం ఉంది. ఇది దక్షిణాదికి దక్కిన గొప్ప అవకాశం. ప్రతి ఓటుకు సమాన విలువ ఉండాలనే రాజ్యాంగ సూత్రానికి మేం కట్టుబడి ఉన్నాం" అని ఆయన పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ (బైరెడ్డి శబరి): మహిళలకు ఆస్తిలో వాటా ఇచ్చింది టిడిపియే
తెలుగుదేశం పార్టీ తరపున యువ ఎంపీ బైరెడ్డి శబరి తన గళాన్ని వినిపించారు. మహిళా సాధికారత విషయంలో టిడిపి ఎప్పుడూ ముందుంటుందని గుర్తుచేశారు.

"గతంలో నందమూరి తారక రామారావు గారు మహిళలకు ఆస్తిలో సమాన వాటా కల్పించి విప్లవాత్మక మార్పు తెచ్చారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ రిజర్వేషన్ బిల్లు మహిళల రాజకీయ ప్రస్థానంలో మైలురాయి. అయితే, దక్షిణాది రాష్ట్రాల జనాభా నియంత్రణ ప్రయత్నాలను దృష్టిలో ఉంచుకుని, పునర్విభజన ప్రక్రియలో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడాలి" అని ఆమె కోరారు.

కాంగ్రెస్ మరియు ప్రతిపక్షాలు

కాంగ్రెస్ ఎంపీలు ప్రధానంగా బిల్లు అమలులోని 'నిబంధనల'ను ప్రశ్నించారు. బిల్లును ఆమోదించి వెంటనే అమలు చేయకుండా, జనాభా గణన మరియు డీలిమిటేషన్ తర్వాతే అమలు చేస్తామనడం మహిళలను వంచించడమేనని విమర్శించారు. "బిసి మహిళలకు ప్రత్యేక కోటా ఎందుకు లేదు?" అని పలువురు ప్రతిపక్ష సభ్యులు నిలదీశారు. రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలను సాకుగా చూపి 2029 లేదా 2034 వరకు వాయిదా వేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు.

డీఎంకే ఎంపీలు మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ అనేది పురుషులు ఇచ్చే దయ కాదని, అది మహిళల జన్మహక్కు అని స్పష్టం చేశారు.
"దక్షిణాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించి దేశాభివృద్ధికి తోడ్పడ్డాయి. ఇప్పుడు జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన చేస్తే, ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూరి దక్షిణాది గొంతు నొక్కేసే ప్రమాదం ఉంది. దీనిపై కేంద్రం స్పష్టమైన హామీ ఇవ్వాలి" అని వారు డిమాండ్ చేశారు.

మొత్తానికి, మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు సూత్రప్రాయంగా మద్దతు తెలిపినప్పటికీ, దాని అమలు తీరు మరియు డీలిమిటేషన్ ప్రక్రియపై మాత్రం అధికార, ప్రతిపక్షాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం మాత్రం ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని, 'నారీ శక్తి'కి తగిన గౌరవం దక్కుతుందని భరోసా ఇచ్చింది.

# మహారాష్ట్రలో ఇక కొత్త రూల్ మరాఠీ రాకపోతే ఏకంగా లైసెన్స్ రద్దు




న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): ఆటోరిక్షా, టాక్సీ డ్రైవర్లకు షాకిచ్చేలా మహారాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలంటే ఇకపై మరాఠీ భాష తప్పనిసరి అని రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రకటించారు. మే 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. రాష్ట్రంలోని 59 ప్రాంతీయ రవాణా కార్యాలయాల్లో డ్రైవర్లకు స్క్రీనింగ్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా డ్రైవర్లు మరాఠీ చదవడం, రాయడం వచ్చని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ మరాఠీ భాషలో కనీస ప్రవేశం లేదని తేలితే, సదరు డ్రైవర్ల లైసెన్స్‌లను రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.
కాగా, ఇప్పటికే ఉన్న స్థానిక భాషా నిబంధనలను కఠినంగా అమలు చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు, డ్రైవర్ యూనియన్లు భగ్గుమంటున్నాయి. ఇక మరాఠీ భాషపై గౌరవం ఉండటం మంచిదే కానీ, భాష రాదనే కారణంతో లైసెన్స్‌లు రద్దు చేయడం అమానుషమని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ ఆరోపించారు. ఇది రాజకీయ లబ్ధి కోసం ప్రజల మధ్య విభజన తీసుకురావడమేనని విమర్శించారు. వేలాది మంది వలస కార్మికులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఇలాంటి నిబంధనలు వారి పొట్ట కొట్టడమేనని డ్రైవర్ యూనియన్ నేత శశాంక్ రావు మండిపడ్డారు. శిక్షలు వేయడానికి బదులు భాషా శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. అయితే, మే 1 గడువు సమీపిస్తున్న తరుణంలో, ముంబై వంటి కాస్మోపాలిటన్ నగరంలో ఈ నిబంధన ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా టెన్షన్ నెలకొంది.

# పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై బీజేపీ 'రామబాణం'

మొదటి పేజీ తరువాయి

1969లో వందలాది మంది విద్యార్థుల బలిదానానికి కారణమైంది కాంగ్రెస్ కాదా? దశాబ్దాల పాటు తెలంగాణ ఆకాంక్షను తొక్కిపెట్టి, చివరకు గత్యంతరం లేక విభజన చేసిన పార్టీ మీది. ఆనాడు పార్లమెంటు తలుపులు మూసి, పెప్పర్ స్ప్రే చల్లి తెలంగాణ ఇచ్చిన విధానాన్ని దేశమంతా చూసింది" అని ఆయన ధ్వజమెత్తారు.

తేజస్వి సూర్య వ్యాఖ్యలపై వివరణ
బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఏనాడూ తెలంగాణ ప్రజలను కించపరచలేదని రామచందర్ రావు స్పష్టం చేశారు.
"తేజస్వి సూర్య మాట్లాడింది విభజన జరిగిన 'తీరు' గురించి, అంతేకానీ తెలంగాణ ఏర్పాటు గురించి కాదు. కాంగ్రెస్ చేసిన అశాస్త్రీయ విభజన వల్ల రెండు రాష్ట్రాల మధ్య నేటికీ గొడవలు జరుగుతున్నాయి. ఆనాడు కాంగ్రెస్ చేసిన తప్పిదాలను ఎత్తిచూపితే, దానిని తెలంగాణ తల్లికి అవమానంగా చిత్రీకరించడం పొన్నం ప్రభాకర్ అవివేకానికి నిదర్శనం" అని ఆయన కౌంటర్ ఇచ్చారు.

బీజేపీ ఎంపీల చిత్తశుద్ధిని శంకించవద్దు
రాష్ట్ర బీజేపీ ఎంపీలను విమర్శించే స్థాయి మంత్రికి లేదని రామచందర్ రావు అన్నారు. "బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రయోజనాల కోసం పార్లమెంటులో పోరాడుతున్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నాయకులు తెలంగాణ ఉద్యమంలో ముందున్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో వారు ఎప్పుడూ ముందుంటారు. మంత్రి పదవి కాపాడుకోవడానికే పొన్నం ప్రభాకర్ ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
తెలంగాణ అభివృద్ధిపై బీజేపీకి స్పష్టమైన విజన్ ఉందని, రాష్ట్రానికి అన్యాయం చేసే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు. "పొన్నం ప్రభాకర్ గారూ.. దమ్ముంటే కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీల అమలుపై చర్చకు రండి. అనవసరమైన అంశాలను పట్టుకుని బీజేపీపై బురద చల్లడం మానుకోండి" అని రామచందర్ రావు హెచ్చరించారు.

# పార్లమెంటులో 'ప్రియాంక' గర్జన

మొదటి పేజీ తరువాయి




బీసీ మహిళలకు చోటేది?
మహిళా రిజర్వేషన్లలో వెనుకబడిన తరగతుల మహిళలకు ఉప-కోటా కల్పించకపోవడంపై ప్రియాంక గాంధీ కేంద్రాన్ని సూటిగా నిలదీశారు. "దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళల్లో అత్యధికులు వెనుకబడిన వర్గాల వారే ఉన్నారు. వారికి ఈ చట్టంలో తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే, సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుంది? ఇది కేవలం అగ్రవర్ణ మహిళలకు మాత్రమే పరిమితం కాకూడదు" అని ఆమె పేర్కొన్నారు.

మహిళల త్యాగాల గుర్తింపు
భారతదేశ నిర్మాణంలో, స్వాతంత్ర పోరాటంలో మహిళల పాత్రను ఆమె కొనియాడారు. "మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు, వారు ఈ దేశానికి వెన్నెముక. కుటుంబ భారాన్ని మోస్తూనే దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు. మహిళలకు రాజకీయ అధికారం కల్పించడం అనేది ప్రభుత్వం ఇచ్చే దయ కాదు, అది వారి ప్రాథమిక హక్కు" అని ప్రియాంక గాంధీ ఉద్ఘాటించారు.

సభలో నిశ్శబ్దం.. ఆపై హర్షధ్వానాలు
ప్రియాంక గాంధీ ప్రసంగిస్తున్నంత సేపు సభలో నిశ్శబ్దం ఆవరించగా, ఆమె లేవనెత్తిన పాయింట్లకు విపక్ష సభ్యుల నుండి భారీ మద్దతు లభించింది. మహిళల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకుంటూనే, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన తీరు ఈ చర్చలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పార్లమెంట్‌లో హై వోల్టేజ్ పాలిటిక్స్
## మమతా పార్టీ తీరుపై రాహుల్ తీవ్ర అభ్యంతరం




న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి కీలకమైన బిల్లులను పార్లమెంట్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే గురువారం పార్లమెంట్ సమావేశం నేపథ్యంలో బుధవారం ఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి కీలక సమావేశం నిర్వహించింది. ఆ కూటమిలోని పార్టీలు ఈ మీటింగ్‌కు అటెండ్ అయి సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ విజ్ఞప్తిపై ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు టాక్ వినిపిస్తోంది.
ఇది ఆమోదయోగ్యం కాదు: ఇండియా కూటమి భేటీలో టీఎంసీ కీలక విజ్ఞప్తిని కూటమి పార్టీ నేతల ముందు ఉంచినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పశ్చిమబెంగాల్ శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నందునా అక్కడ ప్రచారం కీలక దశలో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రత్యేక సమావేశాలకు తమ ఎంపీలు 100 శాతం హాజరు నిర్ధారించడం కష్టం అని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ డిప్యూటీ లీడర్ సాగరికా ఘోష్ ప్రస్తావించగా, టీఎంసీ విజ్ఞప్తిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించినట్లు సమాచారం. ఓటింగ్ సమయంలో ప్రతిపక్ష ఎంపీలు గైర్హాజరు కావడం అంటే పరోక్షంగా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడమేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారని ఇది అస్సలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసినట్లు జాతీయ మీడియాలో కథనాసలు వచ్చాయి. ప్రతిపక్ష పార్టీలన్నీ ఐక్యంగా ఉండి, ఓటింగ్ ద్వారా ఈ బిల్లులను ఓడించాలి అని ఆయన అప్రమత్తం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే టీఎంసీ వైఖరి పట్ల ఇదే సమావేశంలో డీఎంకే నేత టీఆర్ బాలు సైతం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వచ్చే వారం తమిళనాడులోనూ ఎన్నికలు ఉన్నప్పటికీ తమ ఎంపీలందరూ హాజరవుతారని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.
కాగా131 రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టడంపై లోక్‌సభలో గురువారం ఓటింగ్ జరిగింది. డీలిమిటేషన్ బిల్లులపై చర్చకు విపక్షాలు డివిజన్ కోరాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా అంగీకరించడంతో ఓటింగ్ నిర్వహించారు. సభలో ఉన్న మొత్తం 333 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనగా అనుకూలంగా 207 రాగా వ్యతిరేకంగా 126 మంది ఓటు వేశారు. మరో 86 మంది సభకు హాజరే కాలేదు. దీంతో డీలిమిటేషన్ బిల్లులపై సభలో చర్చకు మార్గం సుగమమైంది. దీంతో ఓటింగ్‌కు హాజరు కాని సభ్యులు అధికార పక్షమా? విపక్షమా అనేది తెలాల్సి ఉంది.

# కొల్లూరు భూముల పోరాటంలో కొత్త మలుపు

## మెసారా నేతృత్వంపై ప్లాట్ యజమానుల పూర్తి విశ్వాసం

MESARA
Infra Developers Limited

హైదరాబాద్ పరిసరాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు ఒక కీలక దశలో ఉంది. ఈ నేపథ్యంలో ప్లాట్ యజమానులందరూ ఒకే అభిప్రాయానికి వచ్చారు---తమ సమస్యకు పరిష్కారం మెసారా ఇన్ ఫ్రా నాయకత్వంలోనే సాధ్యమని. ముఖ్యంగా వీవయిఖీు ×అటఖీు సంస్థపై, అలాగే దాని అధినేత మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి పై వారు పూర్తి స్థాయి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ విశ్వాసం వల్లే యజమానులు ఇప్పుడు సమిష్టిగా ఒకే దిశగా కదులుతున్నారు.

నమ్మకానికి ఆధారం -- నాయకత్వంపై స్పష్టమైన విశ్వాసం

ప్లాట్ యజమానులు సుబ్బారెడ్డి గారి నాయకత్వంపై చూపుతున్న విశ్వాసం ఒక ముఖ్యమైన పరిణామంగా నిలుస్తోంది. సమస్య ఎంత క్లిష్టంగా ఉన్నా, దాన్ని చట్టబద్ధ మార్గంలో పరిష్కరించాలనే ఆయన దృక్పథం వారికి నమ్మకాన్ని కలిగిస్తోంది. ఎలాంటి వివాదాస్పద మార్గాలను అనుసరించకుండా, న్యాయపరమైన పద్ధతుల్లో ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా భావిస్తున్నారు.

అతని గత అనుభవం, విలువలకు కట్టుబడి ఉండే స్వభావం కూడా ఈ విశ్వాసానికి కారణంగా నిలుస్తోంది. వ్యక్తిగత ప్రయోజనాలకన్నా సమిష్టి ప్రయోజనాలను ముందుకు పెట్టడం యజమానులను ఆకర్షిస్తోంది. అందుకే వారు ఆయన వెంట నడవాలని నిర్ణయించారు.

ఒకే వేదిక -- యజమానుల ఐక్య కదలిక

గతంలో విడివిడిగా ఉన్న ప్లాట్ యజమానులు ఇప్పుడు ఒకే వేదికపైకి చేరుకున్నారు. వ్యక్తిగతంగా చేసిన ప్రయత్నాలు ఫలితం ఇవ్వకపోవడంతో, సమిష్టిగా కదలడం అవసరమని వారు గుర్తించారు. ఈ ఐక్యత వల్ల వారి పోరాటానికి కొత్త బలం వచ్చింది.

మెసారా ఇన్ ఫ్రా ఆధ్వర్యంలో ఈ సమన్వయం మరింత బలపడుతోంది. సమావేశాలు, చర్చలు, పత్రాల సమీకరణ---ఖశ్రీశ్రీ ॅఫ్త్రవంవ ఖతీవ ఫ్త్రుజూజూవఅఱఅస్త్ర ఱఅ ఖ ర్‌తీబఖ్‌బతీవఛ ఝఅవతీ. దీనివల్ల యజమానుల వాదన మరింత బలంగా మారుతోంది.

చట్టబద్ధ పునాది -- పాత రికార్డుల బలం

కొల్లూరు భూముల వ్యవహారంలో పాత రికార్డులు కీలకంగా మారాయి. గతంలో జరిగిన విభజన, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు అన్నీ చట్టబద్ధంగా జరిగాయని యజమానులు చెబుతున్నారు. ఈ పత్రాల ఆధారంగానే తమ హక్కులను రుజువు చేస్తున్నారు.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, పన్నుల రికార్డులు, అనుభవ హక్కులు---ఖశ్రీశ్రీ ॅఫ్త్రవంవ ఖతీవ ర్‌తీవఅస్త్రీఫ్త్రవఅఱఅస్త్ర్ ఫ్త్రవఱతీ ఎశ్రీఖఱఎ. దీని వల్ల తమే అసలైన యజమానులమని వారు స్పష్టం చేస్తున్నారు.

ఆక్రమణల వల్ల సంక్లిష్టత

కాలక్రమేణా కొంతమంది భూములను ఆక్రమించడం వల్ల సమస్య ప్రారంభమైంది. ముఖ్యంగా 2002 తర్వాత జరిగిన పరిణామాలు వివాదానికి కారణమయ్యాయని యజమానులు చెబుతున్నారు. ఈ పరిస్థితులు సమస్యను మరింత క్లిష్టం చేశాయి.

అయినా కూడా యజమానులు తమ హక్కులను వదులుకోకుండా పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ పోరాటంలో ఇప్పుడు వారికి ఒక దిశ కనిపిస్తోంది.

న్యాయ మార్గంలో ముందడుగు

ప్రస్తుతం ప్లాట్ యజమానులు పూర్తిగా చట్టబద్ధ మార్గాన్నే అనుసరిస్తున్నారు. కోర్టులు, సంబంధిత అధికారుల ద్వారా తమ హక్కులను రుజువు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పత్రాల ఆధారంగా ముందుకు సాగుతున్నారు.

మెసారా ఇన్ ఫ్రా మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియ క్రమబద్ధంగా జరుగుతోంది. ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తూ, న్యాయం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

భవిష్యత్తుపై ఆశలు

ప్రస్తుతం పరిస్థితులు చూస్తే, ప్లాట్ యజమానులలో కొత్త ఆశలు కనిపిస్తున్నాయి. మెసారా ఇన్ ఫ్రా నాయకత్వంలో ముందుకు సాగితే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని వారు నమ్ముతున్నారు.

ఈ ఐక్యత, ఈ విశ్వాసం కలిసి కొల్లూరు భూముల సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం తీసుకురావచ్చని భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఈ పోరాటం ఇప్పుడు సరైన దిశలో సాగుతోందని చెప్పవచ్చు.

# స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న సీఎం

### జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు



అమరావతి,బిఎన్ఎస్ ఏప్రిల్ 16 : రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. హౌస్ లిస్టింగ్– హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఇవాళ ప్రారంభమైంది. ౦వ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేశారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30 తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్ లైన్ లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1 తేదీ నుంచి 30 తేదీ వరకూ ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగనుందని మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ మొదలవుతుందన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన ఇండ్ల గణన( హౌస్ లిస్టింగ్– హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. మొత్తం ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# మధ్యాహ్న భోజన పథకం తనిఖీ చేసిన కలెక్టర్ లక్ష్మీ షా

### పుచ్చలపల్లి సుందరయ్య ఉన్నత పాఠశాల లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



విజయవాడ బిఎన్ఎస్ ఏప్రిల్ 16 : మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ఏ విధంగా అందజేస్తున్నారు విద్యార్థులకు మెరుగైన వసతి ఉన్నదా లేదా తదితర విషయాలను స్వయంగా పరిశీలించేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా బుధవారం విజయవాడ ఉత్తర మండల ప్రాంత పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య స్కూల్ ఆవరణలో ఏర్పాట్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఉత్తర మండల పరిధిలోని పరిధిలో ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టడం జరిగింది. భోజనం సదుపాయం ఏ విధంగా ఉంది మెరుగైన భోజనం విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్నారా లేదా సమగ్ర సమాచారాన్ని క్షుణ్ణంగా తెలుసుకునేందుకు కలెక్టర్ ఈ ప్రాంతంలో పర్యటించారు.

విద్యార్థిని విద్యార్థులతో కలిసి కలెక్టర్ రెవెన్యూ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు మధ్యాహ్న భోజన పథకము లో పాల్గొని భోజనం చేశారు.విజయవాడ ఉత్తర మండల తాసిల్దార్ కాలి లక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ పద్మ, ఉత్తర మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరివెన్నెల, తదితరులు ఈ ఆకస్మిక తనిఖీలు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్




రామచంద్రపురం: (బిఎన్ఎస్ )ఏప్రిల్ :16 : ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రి సుభాష్ కు తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు కోరుతూ అర్జీలు అందాయి. వినతిపత్రాలను స్వీకరించిన మంత్రి, సమస్యలను అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు గైకొనాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై ఎటువంటి ఆలస్యం సహించబోమని, వాటి పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండటం తన బాధ్యత అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

ప్రజలతో మమేకమై వారి సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# ఇంటర్మీడియట్ మార్కులతో రు.5 లక్షలు గెలుచుకుంది



మండపేట (బిఎన్ఎస్)ఏప్రిల్ :16.తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం

ఏడిద జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ నందు చదివిన ఎమ్.మేఘన ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపీసీలో 976/1000 మార్కులు సాధించింది.అక్షరాల అయిదు లక్షల రూపాయలు గెలుచుకుంది.ఇదేంటి ఈ మాత్రం మార్కులు వస్తే అంత మొత్తంలో గెలుచుకోవడం అనుకుంటున్నారు కదాండి.

వివరాల్లోకి వెళితే ప్రస్తుతం ఆర్థిక శ్రీమంతులు సొంత గ్రామానికి ఏదో అభివృద్ధి చేయాలని తపన పడుతున్న సంగతి తెలిసిందే. అలాగే ఏడిద గ్రామానికి చెందిన ఫోరస్ ఆగ్రో సంస్థల అధినేత నామాల పురుషోత్తమరావు కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు ఆ గ్రామానికి చేసారు. అలాగే విద్యకు ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నారు. అందులో భాగంగా ఏడాది హైస్కూల్ లో పదోతరగతి అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థికి రూ.రెండు లక్షలు, హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మేఘన అత్యధిక మార్కులు సాధించి అయుదు లక్షల రూపాయలు గెలుచుకుంది. ఇటువంటి దాతలు ఉంటే ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే విద్యార్థులు సంఖ్య విపరీతంగా పెరుగుతుంది అనడంలో సందేహం లేదు.

అభినందనలు మేఘన..

# పాకిస్థాన్‌ను చేసినట్లు చేశారు ఏపీ విభజనపై ఎంపీ తేజస్వీ సూర్య ఫైర్



న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఆంధ్రప్రదేశ్ విభజన అంశాన్ని ప్రస్తావిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏపీని విడదీసిన తీరు అత్యంత దారుణంగా ఉందని, గతంలో దేశం నుంచి పాకిస్థాన్‌ను ఏ విధంగానైతే అశాస్త్రీయంగా విడదీశారో, ఏపీ పునర్వ్యవస్థీకరణ ను కూడా అదే రీతిలో చేపట్టారని ఆయన మండిపడ్డారు. ఈ విభజన ప్రక్రియలో కనీస ప్రమాణాలు పాటించలేదని ఆయన ధ్వజమెత్తారు. బ్రిటిష్ వారు అనుసరించిన విభజన రాజకీయాల కంటే కాంగ్రెస్ పార్టీ చేసిన ఏపీ విభజన మరీ దారుణంగా ఉందని తేజస్వీ సూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజల మనోభావాలను, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆనాడు హడావుడిగా రాష్ట్రాన్ని ముక్కలు చేశారని ఆయన విమర్శించారు. పార్లమెంట్ వేదికగా ఆయన చేసిన ఈ పోలిక ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది.

# మగువా మగువా.. మీకు వందనం..!!




సృష్టికి మూలం, ప్రగతికి ప్రాణం.. అబల కాదు సకల కళాశోభితమైన సబల భారత నారి. శతాబ్దాల పోరాటాల సాక్షిగా, దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ భారత చట్టసభల గడపపై నారీ శక్తి వందన పతాకం సగర్వంగా ఎగిరింది. కేవలం సంఖ్యల కోటాగా కాకుండా, దేశ నిర్ణయాధికార ప్రక్రియలో మాతృమూర్తుల మేధస్సుకు, పట్టుదలకు దక్కిన రాజ్యాంగబద్ధ గౌరవమిది. 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' అన్న ఆర్యోక్తికి ఆధునిక ప్రజాస్వామ్య రూపమిస్తూ, నవ భారత నిర్మాణంలో మహిళల భాగస్వామ్యాన్ని సుస్థిరం చేస్తూ సాగుతున్న ఈ మహా ప్రస్థానం.. దేశ భవిష్యత్తును సరికొత్త శిఖరాలకు చేర్చే ఒక చారిత్రక విప్లవం!

నేడు ఆకాశంలో సగం కాదు, అన్ని రంగాల్లోనూ మహిళలే అగ్రస్థానంలో ఉన్నారు. అంతరిక్షం నుంచి ఒలింపిక్స్ వరకు, కార్పొరేట్ ఆఫీసుల నుంచి సరిహద్దుల్లో యుద్ధ విమానాల వరకు మహిళలు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకున్నారు. ఒక దేశ ఆర్థిక వ్యవస్థను, ఒక ఇంటి భవిష్యత్తును సమర్థవంతంగా నడపగలిగే శక్తి ఉన్న మహిళకు.. దేశాన్ని శాసించే చట్టసభల్లోకి ప్రవేశించే అర్హత, అవసరం ఖచ్చితంగా ఉన్నాయి.

నారీ శక్తి వందన్ అధినియం అనేది కేవలం ఒక చట్టం కాదు, అది మన తల్లులు, సోదరీమణుల ప్రతిభకు లభించిన గుర్తింపు. మహిళలు చట్టసభల్లోకి వస్తే సమస్యల పరిష్కారంలో ఒక మాతృహృదయంతో కూడిన ఆలోచన ఉంటుంది. అందుకే ఈ బిల్లు కేవలం మహిళల కోసం మాత్రమే కాదు, భారత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత అవసరం.

మనం ఒక్కసారి కాలాన్ని వెనక్కి తిప్పితే.. 1996 సెప్టెంబర్ 12వ తేదీ కనిపిస్తుంది. అప్పటి ప్రధాని హెచ్.డి. దేవెగౌడ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 81వ రాజ్యాంగ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టింది. కానీ, ఆ రోజు పార్లమెంట్‌లో జరిగిన దృశ్యాలు భారత ప్రజాస్వామ్యానికే ఒక మాయని మచ్చ. బిల్లు సభలోకి రాగానే కొందరు నేతలు ఉగ్రరూపం దాల్చారు. బిల్లు కాపీలను లాక్కొని ముక్కలు ముక్కలుగా చింపి గాలిలో ఎగరేశారు. స్పీకర్ మైకులను విరిచేశారు. కేవలం భౌతిక దాడులే కాదు, మాటల తూటాలు కూడా పేలాయి.



మారెళ్ల సమయా రెడ్డి,
డైరెక్టర్, బీఎన్ఎస్ మీడియా

అప్పట్లో ఈ బిల్లును అడ్డుకోవడానికి ఒక యాదవ త్రయం ఏకమైంది. ములాయం సింగ్ యాదవ్, లాలు ప్రసాద్ యాదవ్, శరద్ యాదవ్. వీరు చెప్పిన కారణం సామాజిక న్యాయమే కావొచ్చు, కానీ వారు వాడిన భాష మాత్రం భారత నారీ శక్తిని అవమానించేలా ఉంది.

శరద్ యాదవ్.. ఈ బిల్లు వస్తే పరకటా (షార్ట్ హెయిర్ ఉన్న ఆధునిక) మహిళలే చట్టసభలకు వస్తారు.. గ్రామీణ మహిళల మాటేమిటి? అని ప్రశ్నించారు. ఇది మహిళల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం కాదా?

ములాయం సింగ్ యాదవ్.. ఒక అడుగు ముందుకేసి.. "మహిళా రిజర్వేషన్ వస్తే పార్లమెంటు అంతా ఈలలు, కేకలు వేయించుకునే మహిళలతో నిండిపోతుంది అని అత్యంత వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహిళల సామర్థ్యాన్ని కేవలం బాహ్య సౌందర్యంతో కొలిచే ఈ మనస్తత్వం దేనికి సంకేతం?

లాలు ప్రసాద్ యాదవ్.. కోటాలో కోటా' ఉండాల్సిందే అని పట్టుబట్టి, తన పార్టీ ఎంపీలతో బిల్లు కాపీలను చింపించి గాలిలో ఎగరేశారు. స్పీకర్ చేతిలోని కాగితాలను లాక్కోవడం, మైకులు విరగ్గొట్టడం.. ఇవన్నీ మహిళా అధికారం పట్ల వారికీ ఉన్న భయానికి నిదర్శనాలు.

1996లో ఈ బిల్లును తొలిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టగా... ఈ బిల్లును పరిశీలించడానికి గీతా ముఖర్జీ అధ్యక్షతన ఒక జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేశారు. ఆ రోజే ఆ కమిటీ "ఓబీసీ మహిళలకు కూడా వాటా ఉండాలి" అని సూచించింది. మరో 14 ఏళ్ల తర్వాత.. 2010లో ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో ఈ బిల్లు రాజ్యసభ ముందుకు వచ్చింది. అప్పుడు కూడా అడ్డంకులు తప్పలేదు.

సొంత మిత్రపక్షాలైన ఆర్జేడీ (లాలు ప్రసాద్ యాదవ్), ఎస్పీ (ములాయం సింగ్) లు ప్రభుత్వం పడిపోతుందని బెదిరించినా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. రాజ్యసభలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మార్షల్స్ రంగంలోకి దిగాల్సి వచ్చింది. గొడవ చేస్తున్న ఎంపీలను బలవంతంగా బయటకు పంపి బిల్లును పాస్ చేశారు. కానీ, లోక్‌సభకు వచ్చేసరికి మిత్రపక్షాల వెన్నుపోటుతో ఆ బిల్లు మళ్ళీ మూలన పడింది.

కానీ 2023లో సీన్ మారింది. సెప్టెంబర్ 20వ తేదీన కొత్త పార్లమెంట్ భవనంలో దాదాపు అన్ని పార్టీలు ఈ బిల్లుకు జై కొట్టాయి. కానీ, అక్కడ కూడా ఒక వ్యతిరేక స్వరం వినిపించింది. అది అసదుద్దీన్ ఒవైసీ. ఈ బిల్లులో ముస్లిం మహిళలకు, ఓబీసీ మహిళలకు స్థానం లేదు.. ఇది కేవలం ఉన్నత వర్గాలకే మేలు చేస్తుంది అంటూ ఒవైసీ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు.

అప్పట్లో బిల్లును వ్యతిరేకించిన పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇచ్చాయి. బిల్లును వ్యతిరేకిస్తే మహిళా వ్యతిరేకి అనే ముద్ర పడి.. ఎన్నికల్లో దెబ్బతింటామనే భయం. ఇవన్నీ ఆలోచించుకుని.. కొన్ని అభ్యంతరాలు ఉన్నా.. బిల్లుకు మద్దతు ఇస్తున్నామని ఓట్లు వేశాయి.

మనం గ్రామాల్లో తరచుగా చూస్తుంటాం.. సర్పంచ్ పదవిలో మహిళ కూర్చున్నా, పెత్తనమంతా ఆమె భర్తదే ఉంటుంది. దీన్నే 'సర్పంచ్ పతి' సంస్కృతి అంటాం. ఇప్పుడు రాబోయే 33% రిజర్వేషన్‌తో లోక్‌సభలో కూడా ఇదే రిపీట్ అవుతుందేమో అన్న భయం ఉంది. పురుష నేతలు తమ భార్యలను లేదా కూతుళ్లను కేవలం 'రబ్బర్ స్టాంపుల'గా వాడుకునే ప్రమాదం పొంచి ఉంది.

అయితే ఇక్కడ అసలు చిక్కు రబ్బర్ స్టాంపుల గురించి మాత్రమే కాదు.. ప్రాతినిధ్యం గురించి కూడా. అందుకే ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న 'కోటాలో కోటా' అంటే ాదీజ మహిళలకు రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదు. సామాజిక న్యాయం లేని రిజర్వేషన్ వల్ల అధికారం కేవలం అగ్రవర్ణ మహిళలకే పరిమితమైపోయే అవకాశం ఉంది.

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం కేవలం 15%. ఇది అత్యంత దారుణం. రువాండా, క్యూబా వంటి దేశాల్లో మహిళలు 50% పైగా ఉన్నారు. పరిశోధనలు ఏం చెబుతున్నాయంటే.. మహిళా నేతలు అధికారంలో ఉంటే విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై దృష్టి ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే మహిళలు క్షేత్రస్థాయి సమస్యలను భిన్నమైన కోణంలో చూస్తారు. ఇది కేవలం ఒక రాజకీయ చట్టం కాదు, భారత ఆర్థిక వ్యవస్థను మార్చే ఇంజిన్.

మహిళా రిజర్వేషన్ బిల్లు అనేది ఒక కాగితం మీద సంతకం కాదు, అది కోట్లాది మంది మహిళల ఆత్మగౌరవ పోరాటం. 2029 నాటికి ఇది సాకారమైతే, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా నిజమైన అర్థాన్ని పొందుతుంది. కేవలం సీట్లు కేటాయించడం మాత్రమే కాదు.. పార్టీ అంతర్గత కమిటీల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నిజమైన మార్పు వస్తుంది.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం అనేది కేవలం చట్టసభల్లో స్థానాల కేటాయింపు మాత్రమే కాదు, అది భారత నారీశక్తి ఆత్మవిశ్వాసానికి దక్కిన పట్టాభిషేకం. ఈ చారిత్రక నిర్ణయం ద్వారా రేపటి తరం మహిళలు దేశ భవిష్యత్తును నిర్దేశించే భాగస్వాములుగా, సగర్వమైన నాయకులుగా ఎదగబోతున్నారు. లింగ సమానత్వమే పునాదిగా రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త భారతం, ప్రపంచ యవనికపై శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి సరికొత్త నిర్వచనం చెప్పబోతోంది.

## పదో తరగతి ఫలితాల్లో స్విస్ ప్రభంజనం



హైదరాబాద్.. ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో బండ్లగూడ జాగీర్‌లోని శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని చాటారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అందరూ మొదటి శ్రేణిలో (ఫస్ట్ క్లాస్) ఉత్తీర్ణులు కావడం విశేషం. పాఠశాల స్థాపించిన నాటి నుండి నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ ఫలితాలే దానికి నిదర్శనమని మేనేజిమెంట్ చెబుతోంది.

విలువలు కల విద్యను అందించే విద్యాభారతి అనుబంధంగా నిలుస్తున్న శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్ నడుస్తోంది. తెలంగాణ లో మొదటి ఇంటర్ నేషనల్ స్కూల్ గా ఇది పేరు తెచ్చుకొంది. స్కూలు ప్రారంభమైనప్పటి నుంచి చక్కటి ఫలితాలతో పాఠశాల రాణిస్తోంది.

ఈ ఏడాది ఫలితాల్లో నలుగురు విద్యార్థులు 95 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. మొత్తం విద్యార్థులలో మూడో వంతు మంది 90 శాతానికి పైగా మార్కులు సాధించడం గమనార్హం. ముఖ్యంగా కఠినమైన సబ్జెక్టులుగా భావించే గణితం, సైన్స్ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ స్కోరు సాధించి టాప్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర శ్రమ వారిని ఈ స్థాయికి చేర్చాయని పాఠశాల వర్గాలు తెలిపాయి.

చక్కటి ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి వెన్నంటి ఉండి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కార్యదర్శి డాక్టర్ విశ్వేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విద్యార్థుల ప్రతిభ మాకు ఎంతో గర్వకారణం. సంవత్సరం పొడవునా ఉపాధ్యాయులు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, క్రమబద్ధమైన బోధన వల్లే ఈ విజయం సాధ్యమైంది. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాగే ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని ఆకాంక్షించారు.

శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్ సాధించిన ఈ ఘన విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల మేనేజ్‌మెంట్ కల్పించిన మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణే తమ పిల్లల విజయానికి కారణమని వారు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో విజేతలకు అభినందనలు తెలుపుతూ వేడుకలు నిర్వహించారు.

## నేడే పెంచలకొనలో బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్): -ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రాపూరు మండలం లోని పెంచలకొన క్షేత్రం లో వెలసియున్న శ్రీపెనుశీల లక్ష్మీ నరసింహస్వామి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నందు ఈ నెల అనగా 27-04-2026 నుండి03-05-2026వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీవార్ల కైంకర్యములకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులతో నేడు అనగా17-04-2026వ తేదీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో రెండవ సమీక్ష సమావేశం ఆర్యవైశ్య సత్రం నందు నిర్వహించనున్నారు అని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.జనార్ధన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## నెల్లూరులో ఆటోతో ఢీకొట్టి.. కత్తితో దాడి

నెల్లూరు జిల్లా నెల్లూరు(బి.యన్.యస్): -నెల్లూరు నగరంలోని హర్నాథపురంలో పట్టపగలే దారుణం జరిగింది. ముత్తుకూరు రోడ్డులో బైక్ పై వెళ్తున్న ఆనంద్ కుమార్, అన్నపూర్ణను క్రాంతి బాబు అనే వ్యక్తి తన ఆటోతో ఢీకొట్టాడు. అనంతరం ఆనంద్ కుమార్పై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. తన భార్యతో సంబంధం పెట్టుకున్నాడనే కక్షతోనే క్రాంతి బాబు ఈ దాడికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో పసుపు రైతులు ఆందోళన చేస్తున్నారు. క్వింటా పసుపుకు కనీస మద్దతు ధర లభించడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తూ మార్కెట్ చైర్మన్‌ను ముట్టడించారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కుర్చీలు పగలగొట్టారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు మార్కెట్ యార్డ్ చేరుకొని రైతులను అడ్డుకున్నారు. వ్యాపారులు, మార్కెట్ యార్డ్ అధికారులు కుమ్మక్కై పసుపు రైతులను తీవ్ర నష్టాలకు గురి చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.

## ఆధునిక సాంకేతికత ద్వారా రైతుల అభివృద్ధి సాధ్యం

### జడ్పీ సీఈఓ వెంకటరామన్




శ్రీకాకుళం (బిఎన్ ఎస్):వ్యవసాయం రైతుల జీవనాడి, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత జోడించడం ద్వారానే రైతులు అభివృద్ధి సాధిస్తారని శ్రీకాకుళం జిల్లా పరిషత్ ముఖ్య అధికారి శ్రీ ఆర్. వెంకటరమణ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "ఉత్తరకొస్తా మండల వ్యవసాయ పరిశోధన మరియు విస్తరణ సలహా మండలి సమావేశం" రెండవ రోజు కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్తర కోస్తా జిల్లాల వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతో జరిగిన కార్యక్రమంలో ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయ ప్రధాన శాస్త్రవేత్తలు; వరి, మొక్కజొన్న, చెరుకు, నూనె గింజల పంటలు, అపరాలు వంటి ప్రధాన పంటలలో రాబోయే సంవత్సరంలో చేపట్టవలసిన పరిశోధన కార్యక్రమాలు, విస్తరణ పరిశోధనలపై చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా జీవన ఎరువులు, జీవానియంత్రణ పద్ధతులు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు కార్యక్రమం పై ప్రత్యేక ప్రసంగాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ పీవీ సత్యం నారాయణ, విస్తరణ సంచాలకుల ప్రతినిధి డాక్టర్ ఎ.వి రమణ, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ శ్రీ పి రాజా, శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ అధికారులు వై.వి మురళీకృష్ణ, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. రైతులకు మేలు చేసే అనేక పరిశోధన అంశాలపై చర్చించారు.

# జగన్ మోహన్ రెడ్డి బ్రతుకే ఒక అరాచకం

- ఐదేళ్లు నిధులు, బిల్లులు ఇవ్వకుండా జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకున్నాడు
- మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీశాడు
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను మేము పూర్తి మౌలిక సదుపాయాలతో పూర్తి చేస్తున్నాం
- అభివృద్ధి, పెట్టుబడులకు జగన్ వ్యతిరేకి
- జగన్‌కు విధానం గొడ్డలి రాజకీయం మాత్రమే

---- మంత్రి కొల్లు రవింద్ర




అమరావతి,బిఎన్ఎస్ ,ఏప్రిల్ 16– జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణంపై జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడని, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసిన వ్యక్తి మత్స్యకారుల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవింద్ర మండిపడ్డారు. గురువారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నిన్న నెల్లూరు పర్యటనలో జగన్మోహన్ రెడ్డి మరోసారి తన అసహనాన్ని బయటపెట్టాడు. రాష్ట్ర అభివృద్ధి జరుగుతుండటం తట్టుకోలేక, వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశాడు. ఎక్కడైనా అవకాశం దొరికితే అల్లర్లు రేపాలనే ధోరణి ఆయన వ్యవహారంలో స్పష్టంగా కనిపిస్తోంది. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో కూడా ఆయన దుష్ప్రచారానికి దిగారు. మత్స్యకారులను రెచ్చగొట్టేందుకు అసత్యాలు ప్రచారం చేశారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఈ హార్బర్ నిర్మాణానికి నిధులు, బిల్లులు ఇవ్వకుండా అడ్డుకున్నాడు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు వేగవంతమై, ప్రాజెక్టు దాదాపు పూర్తి స్థాయికి చేరుకుంది. 901 మీటర్ల జెట్టీ, ఫిష్ ల్యాండింగ్ సెంటర్, కోల్డ్ స్టోరేజీలు, వలల భద్రత కోసం గదులు వంటి అన్ని సౌకర్యాలతో ఆధునిక హార్బర్‌గా దీనిని అభివృద్ధి చేస్తున్నం" అని తెలిపారు.

### మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసింది జగనే

"మత్స్యకారుల విషయంలో కూడా ఆయన పాలనలో అనేక అన్యాయాలు జరిగాయి. చెరువులపై హక్కులను దెబ్బతీసే విధంగా జారీ చేసిన జీవో నెంబర్ 217 ద్వారా వారి జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేసి మత్స్యకారులకు న్యాయం చేసింది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనే మత్స్యకారులకు పెన్షన్ పథకం ప్రారంభమైంది. వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం కూడా అప్పుడే మొదలైంది. రూ.4 వేలుగా ప్రారంభమైన ఈ సహాయం నేడు రూ.20 వేల వరకు పెరిగింది. ఆయిల్ సబ్సిడీలు, ఇతర సదుపాయాలు కూడా అందిస్తున్నాం. గతంలో వేటకు వెళ్లి మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఐదేళ్ల పాటు సహాయం అందకపోయినా, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి వారికి అండగా నిలిచింది" అని అన్నారు.

### తమిళనాడు బోట్ల విడుదల అంశంలో జగన్ దుష్ప్రచారం

"సముద్ర గస్తీ విషయంలో కూడా జగన్ పాలనలో నిర్లక్ష్యం జరిగింది. 2017లో ఇతర రాష్ట్రాల బోట్లు రాకుండా మెరైన్ బోట్లు గస్తీ కాస్తుండగా, 2019 తర్వాత అవన్నీ నిలిచిపోయాయి. రిపేర్లు, మెయింటెనెన్స్ లకు కూడా డబ్బులు ఇవ్వకపోవడం, సిబ్బందిలను తొలగించడం వల్ల సముద్ర సరిహద్దులు బలహీనపడ్డాయి. ఫలితంగా తమిళనాడు బోట్లు వచ్చి మన మత్స్య సంపదను దోచుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గుర్తించిన వెంటనే చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ గారు అధికారులను అప్రమత్తం చేసి స్పీడ్ బోట్లు ఏర్పాటు చేశారు. 650 హార్స్ పవర్ ఇంజిన్లతో గస్తీ బలపరిచి, అక్రమంగా వచ్చిన బోట్లను నియంత్రించే చర్యలు చేపట్టారు. తమిళనాడు బోట్లను పట్టుకున్న తర్వాత యువనేత నారా లోకేష్ చెప్పడం వలనే ఆ బోట్లను పోలీసులు విడుదల చేశారు అనడం కూడా పూర్తిగా అవాస్తవం. "ఇది మా గ్రామాల సమస్య, మేము చర్చించుకొని పరిష్కరించుకుంటాం" అని స్థానిక గ్రామాల ప్రజలు చెబితే వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూ, వారి నిర్ణయాల ప్రకారమే ముందుకు వెళ్లాం. అయినా కూడా ఈ అంశాన్ని రాజకీయంగా మలచాలని జగన్ చేసిన ప్రయత్నం బాధాకరం" అని అన్నారు.

### దేశ రక్షణపై జగన్‌కు బాధ్యత లేకే సాగర్ సంస్థను తరిమేస్తా అంటున్నాడు

"జువ్వలదిన్నెలో కేంద్ర అనుమతితో సాగర్ డిఫెన్స్ సంస్థకు భూమి కేటాయించడం జరిగింది. ఇది దేశ రక్షణకు ఉపయోగపడే కీలక ప్రాజెక్ట్. భవిష్యత్తులో సముద్ర తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడంలో ఈ సంస్థ చేసే పరిశోధనలు ఎంతో ఉపయోగపడతాయి. ఇలాంటి ప్రాజెక్టులను వ్యతిరేకించడం ద్వారా జగన్ దృష్టిలో దేశ ప్రయోజనాలపై ఎంత నిర్లక్ష్యం ఉందో తెలుస్తోంది. "మొత్తం హార్బర్‌ను సాగర్ డిఫెన్స్‌కు ఇచ్చేస్తున్నారు" అంటూ జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నిజానికి, కేవలం 170 మీటర్ల ప్రాంతాన్ని మాత్రమే ఆ సంస్థకు కేటాయించాం. కనీస అవగాహన లేకుండా ప్రజల్లో అపోహలు సృష్టించడం దురదృష్టకరం. జగన్‌కు తల్లి అంటే ప్రేమ లేదు కాబట్టి వెళ్లగొట్టాడు.. చెల్లి అంటే ప్రేమ లేదు కాబట్టి వెళ్లగొట్టాడు. సొంత బాబాయిని వేసేసాడు. రాష్ట్ర ప్రజలు ఓటు వేయలేదని రాష్ట్రం నాశనం అయిపోవాలని జగన్ కోరుకుంటున్నాడు. చివరికి దేశం అంటే కూడా భక్తి లేనటువంటి ఒక దుర్మార్గమైన ఆలోచన ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఈ దేశ రక్షణ కోసం జవాన్లు ప్రాణాలు అర్పిస్తున్నారు. బోర్డర్లో మన సైనిక సోదరులు మనకి రక్షణగా ఉంటున్నారు. రాబోయే రోజుల్లో సముద్ర తీర ప్రాంతాల్లో పక్క దేశాలు ఏవైనా మన దేశంపై దాడులు చేయాలని ప్రయత్నం చేసినప్పుడు ఈ సాగర డిఫెన్స్ చేస్తున్నటువంటి రీసెర్చ్ ద్వారా దేశాన్ని రక్షించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇటువంటి సంస్థను తరిమి కొడతాను అంటున్నాడు అంటే జగన్ వ్యక్తిత్వం ఏంటో అర్థం అవుతుంది. జగన్‌కు ఉన్న ప్రేమ ఉన్నదల్లా ఒకటే గొడ్డలి పార్టీ, గొడ్డలి గుర్తు. ఏదైనా నరుక్కుంటూ పోవడమే జగన్మోహన్ రెడ్డి నైజం. అభివృద్ధిని అడ్డుకోవడం, అపోహలు సృష్టించడం, ప్రజలను రెచ్చగొట్టడం ఇవే జగన్ రాజకీయ విధానం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అభివృద్ధి, పెట్టుబడులను అడ్డుకునే చరిత్ర జగన్ రెడ్డిది

"2019–24 మధ్య 800 సంస్థలను ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టిన వ్యక్తి ఎవరో ప్రజలు గుర్తుంచుకోవాలి. 2014--19 మధ్య గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మైనస్ 6 డిగ్రీల చలిలో దావోస్‌కు వెళ్లి, ప్రపంచ సంస్థల ముందుకు మన రాష్ట్ర వనరులు, అవకాశాలను వివరించి పెట్టుబడులకు ఆహ్వానించారు. అలా అనేక సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తే, తరువాతి కాలంలో వాటిని భయపెట్టి వెళ్లగొట్టిన పరిస్థితి ఏర్పడింది. కియా మోటార్స్ వంటి సంస్థలను బెదిరించడంతో వారు మరో యూనిట్‌ను తమిళనాడుకు తరలించుకున్నారు. అమరరాజా బ్యాటరీస్ రాష్ట్రాన్ని విడిచి తమిళనాడు, తెలంగాణకు వెళ్లింది. లూలు గ్రూప్ అధినేత యూసుఫ్ అలీ స్వయంగా పత్రికా ప్రకటన ఇచ్చి "ఆంధ్రప్రదేశ్‌కు రావొద్దు" అని చెప్పే స్థితి ఎందుకు వచ్చింది? ఇవన్నీ జరిగినవి వాస్తవాలు కాదా? ఎంపీలు, నాయకులు వెళ్లి బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ చేసిన సంఘటనలు లేవా? ఇప్పుడు అదే రాష్ట్రంపై మళ్లీ నమ్మకం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో సుమారు 25% పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు రావడం, ఈ ప్రభుత్వంపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనం. ఒకప్పుడు "వచ్చే సంస్థలన్నీ వెళ్లగొడతా" అన్న అనడంతో జగన్ విశ్వసనీయత ఏంటి? ప్రజలు జగన్‌పై నమ్మకం లేకే 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవ చేశారు.

### రాష్ట్రాభివృద్ధిపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు

"అమరావతి విషయంలో కూడా దాడులు, అనిశ్చితి సృష్టించడం వల్లే పెట్టుబడిదారుల్లో అనుమానాలు పెరిగాయి. అందుకే అమరావతికి చట్టబద్ధత కల్పించి, రాష్ట్ర అభివృద్ధికి స్థిరత్వం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. "నేను వస్తే చట్టాన్ని మార్చేస్తా" అనే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఇక్కడ ప్రజలు కోరిందే జరుగుతుంది, వ్యక్తిగత అజెండాలు కాదు. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువనేత నారా లోకేష్ గారి స్ఫూర్తితో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖపట్నంలో గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. భారీ స్థాయిలో మెటల్, ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు వేల కోట్ల పెట్టుబడులతో లక్షలాది ఉద్యోగాలను సృష్టించబోతున్నాయి. క్వాంటం కంప్యూటింగ్ వంటి భవిష్యత్ సాంకేతికతలను ముందుగానే రాష్ట్రానికి తీసుకురావాలన్న దూరదృష్టి ఈ ప్రభుత్వానికి ఉంది. దేశవ్యాప్తంగా డేటా సెంటర్ల సామర్థ్యం 1 గిగావాట్ లోపే ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లోనే ఇప్పటికే 3 గిగావాట్ల పనులు జరుగుతుండగా, మరో 3 గిగావాట్లు ప్రణాళికలో ఉన్నాయి. ఈ అభివృద్ధిని చూసి తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని ప్రజలు గ్రహించాలి. సాగర్ డిఫెన్స్ వంటి సంస్థలు వస్తే వేలాది ఉద్యోగాలు వస్తాయి, మత్స్యకారులు కూడా ఉద్యోగస్తులుగా మారే అవకాశాలు ఉంటాయి. కానీ అలాంటి ప్రాజెక్టులపైనా జగన్ వ్యతిరేకత వ్యక్తం చేయడం బాధాకరం" అని అన్నారు.

### రాష్ట్రాభివృద్ధే మా ధ్యేయం -- విధ్వంసమే జగన్ నైజం

"గత ఐదేళ్లలో మీడియాపై ఒత్తిడి, ఉద్యోగులపై బెదిరింపులు, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, నాయకులను జైలుకు పంపించడం వంటి చర్యలు జరిగాయి. చివరకు ప్రజల విశ్వాసాన్ని కూడా పొందలేకపోయారు. ప్రజాస్వామ్యంలో అది అసాధ్యం. ఈ ప్రభుత్వం మాత్రం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. అన్ని వర్గాల అభివృద్ధి, యువతకు ఉపాధి, రాష్ట్రానికి గౌరవం తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి తెలిపారు.

## నీకు ఎంత ధైర్యం..?.. తేజస్వి సూర్యపై కవిత నిప్పులు



న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో సభ ముందుకు కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులను తీసుకొస్తుంది. ఈ బిల్లులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెంచే ప్రక్రియలో తెలంగాణ రాజకీయ ప్రాతినిధ్యం తగ్గితే సహించేది లేదని, తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారని ఆమె హెచ్చరించారు.

ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ ప్రాతినిధ్యం 3.13 శాతంగా ఉందని, ఇది అత్యంత కనిష్ట స్థాయి అని కవిత పేర్కొన్నారు. "పునర్విభజన తర్వాత కూడా పార్లమెంట్‌లో తెలంగాణకు కనీసం 3.13 శాతం ప్రాతినిధ్యం ఉండాలి. దీనిని మా రాష్ట్రానికి బేస్‌లైన్ (కనిష్ట స్థాయి) గా పరిగణించాలి. అంతకంటే ఒక్క శాతం తగ్గినా తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లే" అని ఆమె స్పష్టం చేశారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న 50 శాతం సీట్ల పెరుగుదల పైకి సానుకూలంగా కనిపిస్తున్నా, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు వచ్చే సీట్ల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని, ఇది ప్రాంతీయ అసమానతలకు దారితీస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంపై కవిత తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో కాకుండా, ఓబీసీ రిజర్వేషన్ల బిల్లుతో ముడిపెట్టాలి. 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు తగిన వాటా (కోటాలో కోటా) కల్పిస్తేనే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుంది" అని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణ, అభివృద్ధిలో ముందంజలో ఉన్న దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం ప్రజాస్వామ్య విరుద్ధమని, దీనిపై పార్లమెంట్ నుంచి వీధుల వరకు పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం: మంత్రి కీలక వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): దక్షిణ భారతదేశంలో ఓటమి చవిచూస్తున్న బీజేపీ డీలిమిటేషన్ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అసోంలో చేసిన విధానాలను ఇప్పుడు దక్షిణ భారతదేశంలో పునరావృతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, బీజేపీకి అనుకూలంగా రాజకీయ పరిస్థితులను మార్చేందుకు కృషి జరుగుతోందన్నారు. గతంలో కూడా డీలిమిటేషన్ ప్రక్రియలు జరిగినప్పటికీ, అప్పట్లో ఇంతటి స్థాయిలో అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుత విధానంపై పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి లోతుగా అధ్యయనం చేసి సమతుల్యమైన, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించారని తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియను సమతుల్యంగా, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఈ నెల 20న కాళేశ్వరంలో సీఎం రేవంత్ పర్యటన.. మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన



న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20న కాళేశ్వర ప్రాజెక్టు పరిధిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించనున్నారు. గతంలో కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ పియర్లను సీఎం పరిశీలించి, పునరుద్ధరణ పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించనున్నారు. అదేవిధంగా కాళేశ్వరంలోని గోదావరి నది వద్ద జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించనున్నారు.

పర్యటన ముగింపులో ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల భవిష్యత్తుపై ఆయన కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇప్పటికే రంగంలోకి దిగారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు యంత్రాంగంతో కలిసి భద్రత, సభా ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎక్కడా లోపాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## పార్టీకి పిలిచి కొట్టిన స్నేహితులు.. విశాఖ యువతి మృతి కేసులో కీలక విషయాలు



న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): విశాఖలో యువతి శాంతికుమారి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పార్టీ పేరుతో పిలిచి స్నేహితులు కొట్టడంతోనే ఆమె మనస్థాపం చెందారు. పార్టీ అయిన తర్వాత శాంతి కుమారి తో ముగ్గురు యువకులు, ఇద్దరు అమ్మాయిలు గొడవ పడినట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. పార్టీలో సాయి కిరణ్, లక్ష్మి సౌజన్య, జశ్వంత్ సహా మరో ఇద్దరు ఉన్నట్టు గుర్తించారు. మిత్రులు కొట్టారనే బాధతో శాంతికుమారి ఆత్మహత్య చేసుకుందని విశాఖ ఏసీపీ నరసింహమూర్తి తెలిపారు. మిత్రులతో కలిసి పుట్టినరోజు పార్టీకి శాంతికుమారి హాజరయ్యారని, ఆ తర్వాత మిత్రుల మధ్య గొడవ జరిగిందని చెప్పారు. ఈ క్రమంలో శాంతికుమారిపై మిగతా స్నేహితులు దాడి చేశారని, ఈ బాధతోనే శాంతికుమారి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఈ కేసులో మొత్తం ఐదుగురు యువకులు, ఒక యువతిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని ఏసీపీ నరసింహమూర్తి స్పష్టం చేశారు.

## తెలంగాణ కుల గణన రిపోర్ట్ 46.25 శాతంతో అగ్రస్థానంలో బీసీలు




న్యూస్ డెస్క్, 16 ఏప్రిల్ (బిఎన్ఎస్): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వే ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా అత్యంత పారదర్శకమైన పద్ధతుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సామాజిక న్యాయం, సమానత్వం సాధించడంలో ఈ నివేదిక ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### 97.10 శాతం సర్వే పూర్తి..

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కోటి 12 లక్షల 36 వేల 849 కుటుంబాలను సందర్శించి, అంటే దాదాపు 97.10 శాతం సర్వేను పూర్తి చేయడం గమనార్హం. సుమారు ఒక లక్షా మూడు వేల మంది ప్రభుత్వ సిబ్బందిని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేసి, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి 'సెల్ఫ్ డిక్లరేషన్' పద్ధతిలో సమాచారాన్ని సేకరించారు. మొత్తం 3 కోట్ల 55 లక్షల 50 వేల 759 మంది జనాభా వివరాలను పకడ్బందీగా క్రోడీకరించారు. తాము సేకరించిన ఈ ప్రామాణికమైన డేటాను కేంద్ర ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకోవాలని, మందబలంతో కాకుండా శాస్త్రీయంగా జనగణన చేపట్టాలని తెలంగాణ సర్కార్ డిమాండ్ చేస్తోంది.

### రాష్ట్ర జనాభాలో బీసీలు 56.36 శాతం

ఈ సర్వే ద్వారా వెల్లడైన సామాజిక వర్గాల బలాబలాలను పరిశీలిస్తే.. రాష్ట్రంలో బీసీల జనాభా అత్యధికంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. మొత్తం జనాభాలో బీసీలు 56.36 శాతంగా ఉండగా, ఎస్సీలు 17.42 శాతం, ఎస్టీలు 10.43 శాతం మరియు ఓసీ వర్గాలు 15.79 శాతంగా నమోదయ్యాయి. ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే, సుమారు 4 శాతం మంది ప్రజలు తమకు ఎలాంటి కులం లేదని పేర్కొన్నారు. ఈ గణాంకాలు భవిష్యత్తులో రాష్ట్రంలో రిజర్వేషన్ల ఖరారుకు మరియు సంక్షేమ పథకాల రూపకల్పనకు దిక్సూచిగా మారనున్నాయి.

### మాదిగలే టాప్..

కులాల వారీగా వివరాలను చూస్తే.. మాదిగ సామాజిక వర్గం 36.58 లక్షల మందితో (10.3%) రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత షేక్ ముస్లింలు 27.96 లక్షలతో (7.9%), ముదిరాజ్ వర్గం 26.39 లక్షలతో (7.4%) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. అలాగే లంబాడ/బంజారా (6.8%), యాదవ (5.7%), రెడ్డి (4.8%), గౌడ్ (4.6%), మాల (4.1%), మరియు మున్నూరుకాపు (3.9%) సామాజిక వర్గాలు టాప్–10 జాబితాలో ఉన్నాయి. ఈ సమగ్ర సర్వే వివరాలన్నింటినీ సామాన్య ప్రజల అందుబాటు కోసం ఎవర్.వశ్రీఖఅస్త్రుఖుఖు.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఉంచారు.

# సినిమా న్యూస్

## రొమాన్స్ మూడ్ లోకి రెబల్ స్టార్



పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ మరియు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయూయి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తనదైన ముద్ర వేసిన సందీప్ ఈసారి ప్రభాస్‌ను ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో చూపిస్తూనే కథలో రొమాన్స్ మరియు భావోద్వేగాలను మునుపెన్నడూ చూడని విధంగా డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

సాధారణంగా ప్రభాస్ అంటే మనకు 'వర్షం', 'డార్లింగ్' వంటి సినిమాల్లోని క్లాస్ రొమాన్స్ గుర్తొస్తుంది. కానీ 'స్పిరిట్'లో మాత్రం వంగా మార్క్ బోల్డ్ అండ్ ఇంటెన్సివ్ రొమాన్స్ ఉండబోతోందని సమాచారం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లలో ప్రభాస్ బాడీపై గాయాలు, బ్యాండేజీలతో రగ్గడ్ లుక్‌లో కనిపిస్తుండగా.. హీరోయిన్ త్రిప్తి దిమ్రి ఆయనకు సిగరెట్ వెలిగిస్తున్నట్లు ఉన్న విజువల్స్ చూపిస్తూ వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా ఘాటుగా ఉండబోతుందని అర్థమవుతోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా ఒక సంక్లిష్టమైన ప్రేమకథ కూడా ఈ సినిమాలో అంతర్లీనంగా ఉంటుందని ఫిలిం నగర్ టాక్.
సందీప్ రెడ్డి వంగా తన సినిమాల్లో హీరో పాత్రలను చాలా వైల్డ్ గా అలాగే లవ్ కోసం ఎంతకైనా తెగించేలా తీర్చిదిద్దుతారు. 'స్పిరిట్'లో కూడా ప్రభాస్ పాత్రలో ఒక కొత్త రకమైన 'యాంగ్రీ యంగ్ మ్యాన్' రొమాన్స్ చూడబోతున్నాం. ఇది ప్రభాస్ పాత ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసి ఒక సరికొత్త కోణాన్ని ప్రజెంట్ చేయబోతున్నాడ వంగా. 2027 మార్చి 5 విడుదల కానున్న ఈ చిత్రం కోసం అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

## సందీప్ కిషన్ 'పవర్ పేట' షురూ




వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సందీప్ కిషన్, టాలీవుడ్‌లో 16 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ స్పెషల్ అకేషన్‌ను పురస్కరించుకుని, తన తదుపరి భారీ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. 'యాత్ర', 'ఆనందో బ్రహ్మ' వంటి సూపర్ హిట్ చిత్రాలను అందించిన విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తుండటం విశేషం. కాగా ఈ సినిమాకు 'పవర్ పేట' అనే మాస్ టైటిల్‌ను ఖరారు చేశారు. దర్శకుడు కృష్ణ చైతన్య ఈ సినిమా కోసం ఒక అద్భుతమైన రా అండ్ రస్టిక్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఈ సినిమా కోసం సందీప్ కిషన్ తన కెరీర్‌లోనే మునుపెన్నడూ చూడని విధంగా ఒక మేకోవర్ అవ్వబోతున్నారు.

తాజాగా రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటేనే సినిమా ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. రక్తంతో తడిసిన చదరంగం బోర్డు, విరిగిపోయిన పావులు, వాటి మధ్య నలిగిపోయిన ఒక రోజా పువ్వు.. ఇవన్నీ చూస్తుంటే వ్యూహాలు, త్యాగాలు, అధికార దాహం చుట్టూ కథ తిరుగుతుందనిపిస్తోంది. 'Love. Honour. Politics" అనే ట్యాగ్‌లైన్ సినిమాలోని మెయిన్ థీమ్స్‌ను స్పష్టం చేస్తోంది.

## రుక్మిణి వసంత్ క్రేజీ లైనప్



కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ తన నేచురల్ యాక్టింగ్‌తో ఇప్పుడు సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీని ఏలేస్తోంది. రిషబ్ శెట్టి ప్రతిష్టాత్మక చిత్రం 'కాంతార: చాప్టర్ 1' లో కనకవతిగా పవర్‌ఫుల్ రోల్ దక్కించుకున్న ఈ భామకు ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ ఈమెకు దక్కింది.

'లబ్బర్ పందు' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు తమిళరస పద్యముత్తు, తన తదుపరి చిత్రాన్ని ధనుష్‌తో తెరకెక్కించబోతున్నారు. ధనుష్ కెరీర్‌లో 57వ చిత్రంగా (డి57) రాబోతున్న ఈ సినిమాలో రుక్మిణి వసంత్‌ను హీరోయిన్‌గా ఖరారు చేశారు. గతంలో ఆమె కోలీవుడ్‌లో చేసిన 'ఏస్' (విజయ్ సేతుపతి సరసన), 'మదరాసి' (శివకార్తికేయన్ సరసన) చిత్రాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. కానీ, ఈ ధనుష్ ప్రాజెక్ట్ ఆమెకు కోలీవుడ్‌లో గ్రాండ్ బ్రేక్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కేవలం తమిళంలోనే కాదు, అన్ని ప్రధాన భాషల్లోనూ.. ఎన్టీఆర్, యష్, ధనుష్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకోవడంతో రుక్మిణి వసంత్ కెరీర్ ఇప్పుడు టాప్ గేర్‌లోకి వెళ్ళిపోయింది. ఈ సినిమాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి విడుదలయ్యే 2026-27 సంవత్సరాల్లో రుక్మిణి సౌత్ ఇండియాలో నంబర్ వన్ హీరోయిన్‌గా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## 'శ్రీనివాస మంగాపురం' టీజర్ రిలీజ్

సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన మనవడు, రమేష్ బాబు తనయుడు జయకృష్ణ టాలీవుడ్‌కు హీరోగా పరిచయమవుతున్నారు. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి విలక్షణమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'శ్రీనివాస మంగాపురం' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం, అశ్విని దత్ సమర్పణలో పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ మంచి అంచనాలను పెంచగా.. తాజాగా బుధవారం ఈ సినిమా టీజర్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా విడుదల చేసి జయకృష్ణకు ఆశీస్సులు అందించారు.

